# కార్పొరేట్ ప్రయోజనాల కోసమే 4 లేబర్‌కోడ్‌లు




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** కార్పొరేట్ ప్రయోజనాల కోసం కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా భువనగిరిలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా లేబర్ కోడ్లను అమలు చేయాలని ప్రయత్నిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, నాయకులు పిన్నం జగన్, శ్రీనివాస్, ఎర్ర బాబు, రవి, కుమార స్వామి, అరుణ్, జహంగీర్, మైసయ్య, కరీం, నాయక్, కరుణాకర్, వెంకటేష్, మల్లేశం, నర్సింహా పాల్గొన్నారు.

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 13 ఫిబ్రవరి , 2026 | పేజీలు : 05

# పైకి ధీమా.. లోన టెన్షన్

## అంతుచిక్కని ఓటర్ నాడి

**ముున్సిపల్ ఎన్నికల గెలుపు మాదంటే మాదే అని ఆయా రాజకీయ పార్టీల నుండి పోటీ చేసిన అభ్యర్థులు పైకి ధీమాగా చెబుతున్నా... లోన మాత్రం టెన్షన్ పడుతున్నారు. కొన్ని ప్రభుత్వ సర్వేలు ఎన్నికల ఫలితాలు ఇలా ఉంటాయి... ఫలానా వారిదే విజయం అని వెల్లడించిన వాటిని నమ్మని పరిస్థితి. ఓటరు నాడి ఏ మాత్రం తమకే అంతు చిక్కడం లేదని పోలైన ఓట్లలో కూడికలు తీసివేతల పనిలో పడ్డారు.**



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలో సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీలు ఉన్నాయి. మొత్తం 141 వార్డులుండగా కోదాడలో 3 వార్డులు, హుజూర్‌నగర్‌లో 1 వార్డు ఏకగ్రీవం కాగా 137 వార్డులకు అధికారులు ఎన్నికలు నిర్వహించారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఓటరు నాడి ఎవరు కూడా పసిగట్టలేకపోతున్నారు. పైకి తమదే గెలుపు అంటూ ఆయా రాజకీయ పార్టీల నుండి పోటీ చేసిన అభ్యర్థులు చెపుతున్న లోన మాత్రం టెన్షన్ పడుతున్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రభుత్వ ఇంటిలిజెన్సీ, ఎస్ఎస్‌బి అధికారులు తమ సర్వేలను వెల్లండించారు. వీరితో పాటు మరికొన్ని ప్రైవేట్ సంస్థలు కూడా సర్వేలు నిర్వహించి ఫలితాలు ఇలా ఉంటాయని చెప్పడం జరిగింది. అయిన వాటిని వారు ఏ మాత్రం విశ్వసించడం లేదు. జిల్లాలోని ఐదు మున్సిపాలిటిలో సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో విజయం సాధించి చైర్మన్ పీఠాలను దక్కించుకుంటారని చెప్పడం జరిగింది. తిరుమలగిరి మున్సిపాలిటిలో మాత్రమే బిఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కువ స్థానాల్లో విజయం సాధించి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటారని తేల్చాయి. కాని వీటిని అభ్యర్థులు ఏమాత్రం విశ్వసించడంలేదు. తాము పోటీ చేసిన వార్డుల్లో ఏ ఓటర్ ఎటువైపు ఓటు వేశారన్నది వారికి తమ కంటే ఎక్కువగా తెలుసా, తామకే ఓటర్ నాడి అంతుచిక్కకుండా ఉందని బహిరంగంగానే చెబుతున్నారు. ప్రధాన పార్టీలైన అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజేపి పార్టీల అగ్ర నేతలు కూడా ఈ సర్వేలను కొట్టిపారేస్తున్నారు. కొంతమేరకు అధికార కాంగ్రెస్ నాయకులు విశ్వసిస్తున్న బిఆర్ఎస్, బిజేపిలు మాత్రం అధికార పార్టీ అభ్యర్థులతో తమ పార్టీ అభ్యర్థులు పోటా పోటీగా తలపడ్డారని చెబుతున్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టి అధికంగా డబ్బు, మద్యం పంపిణీ చేసినంత మాత్రన ఓటర్లు ఓట్లు వేయరని, మున్సిపాలిటిల పరిధిలోని ఓటర్లు అధికంగా విద్యావంతులని, అన్ని ఆలోచించే ఓటు వేస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎవరి వాదన ఎలా ఉన్నా.. గురువారం వెల్లడయ్యే ఫలితాల కోసం వేచిచూడాల్సిందే.


# కార్మిక హక్కుల రక్షణకు ఐక్య పోరాటాలు ఉద్ధృతం



**ప్రజాపక్షం/నల్లగొండ :** కార్మికులు వందేళ్ల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాపాడుకోవాలంటే ఐక్య ఉద్యమాల ద్వారానే సాధ్యమని ట్రేడ్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏఐటియూసి,సిఐటియూ,ఐఎన్‌టియూసి,బిఆర్‌టియూ,ఐఎఫ్‌టియూ సంయుక్త ఆధ్వర్యంలో సుభాష్ విగ్రహం నుంచి పెద్దగడియారం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం సభ చేపట్టారు.ఈ సభలో ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి,ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య,బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి, ఐఎఫ్‌టియూాయూ జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస నేత మాట్లాడుతూ కార్మిక హక్కుల రక్షణ కోసం జరుగుతున్న పోరాటాలకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికులను బానిసలుగా మారుస్తోందని విమర్శించారు.ఈకార్యక్రమంలో సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు పాణెం వెంకట్ రావు,దోనకొండ వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుండె రవి, కార్యదర్శి రేవల్ల యాదయ్య, సివిల్ సప్లై నల్లగొండ అధ్యక్షులు నాగరాజు,ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు నందం,ఎంప్లాయిస్ యూనియన్ నల్లగొండ డివిజన్ కార్యదర్శి ఎన్ఆర్.సి రాజు,మిషన్ భగీరథ జిల్లా కార్యదర్శి ఎండి జానీ పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి

**ప్రజాపక్షం/కోదాడ:** జాతీయ కార్మికుల సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఎఐటియుసి, సిఐటియు, ఐఎఫ్‌టియు సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె సందర్భంగా భారీ ర్యాలీ బస్టాండ్ సెంటర్ నుండి రంగా థియేటర్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం జరిగిన సభలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ముల్కలపల్లి రాములు, ఎఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఉదయగిరి మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడి కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని 44 రకాల చట్టాలను తక్షణమే పునరుద్ధరించాలన్నారు. సమ్మెకు సంఘీభావం తెలిపిన సిపిఐ జిల్లా కార్యవర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఎళ్లవేళలా మా మద్దతు ఉంటుందని, మోదీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన మరిన్ని సమరశీల పోరాటాలు కొనసాగించాలని, మతోన్మాద నరేంద్రమోడి దేశానికి ప్రమాదకరంగా తయారయ్యాడని ఇలాంటి ప్రమాదకరంగా తయారయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల జిల్లా నాయకులు దొడ్డా వెంకటయ్య, వెంకటేశ్వరరావు, ఎస్‌కె లతీఫ్, మిట్టగణపుల ముత్యాలు, రవి, పోతురాజు సత్యనారాయణ, శ్రీనివాస్, ప్రసాద్, వెంకటేష్, తిరపయ్య, కొండలు, నాగయ్య పాల్గొన్నారు.



### మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు

# భారీ పోలీస్ బందోబస్తు

## లెక్కింపు కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు

## విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధం

## జిల్లా ఎస్‌పి కె.నర్సింహ్మా

**ప్రజాపక్షం/సూర్యాపేట:** మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా 350 మంది పోలీసులతో భారీ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్‌పి కె.నర్సింహా అన్నారు. శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నట్లు, అక్కడ 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడెంచల భద్రత నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా 163 బిఎన్ఎస్ఎస్ (144సెక్షన్ అమలు) చేస్తున్నామని అన్నారు. నేడు ఉదయం ఆరు గంటల నుండి శనివారం ఉదయం ఆరు గంటల వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ఓట్ల లెక్కింపునకు హాజరయ్యే అభ్యర్థులు, ఏజెంట్లు, నిషేదిత వస్తువులు అయిన అగ్గిపెట్టే, లైటర్, ఇంక్ బాటిల్స్, పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకరాకూడదని తెలిపారు. తనిఖీలు చేసే సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారు మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, బైక్ ర్యాలీలు, డిజేలు, టపాసులు కాల్చడం వంటి చర్యలకు అనుమతి లేదని అన్నారు. గెలిచిన అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉండాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లెక్కింపు కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్యూఆర్టి టీములు, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీములు, స్ట్రైకింగ్ ఫోర్స్‌లు సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు.



## విద్యార్థులకు కంటి పరీక్షలు

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు గురువారం కంటి పరీక్షలు నిర్వహించారు. పలువురు విద్యార్థులకు కంటి చూపులో సమస్య ఉండగా వారికి కంటి జోళ్ళు వాడాల్సిందిగా సూచించారు. కొంత మంది విద్యార్థులను వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు రావల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడి శ్రీలతశ్రీను, మార్కెట్ కమిటి చైర్మన్ నర్రా వినోదమోహన్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** చిన్నఅడిశర్లపల్లి గ్రామ పంచాయతీలో గురువారం ఆ గ్రామ సర్పంచ్ పందుల వెంకటయ్య అధికారులతో కలిసి నూతన అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్‌ఏ బాలునాయక్ సహకారంతో చిన్నఅడిశర్లపల్లి గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరస్వతి, ఉప సర్పంచ్ గడ్డం రవిజ్యోతి, వార్డు సభ్యులు కూర దేవేందర్, భూతరాజు లక్ష్మయ్య పాల్గొన్నారు.

## రూ. 10వేలు సహాయం




**ప్రజాపక్షం/నకిరేకల్:** మండలంలోని చందుపట్ల గ్రామపంచాయతీ పరిధిలో గల కందిమల్ల వారి గూడెం కు చెందిన ఆది మల్ల వనాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆర్థిక సహకారంతో మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ ఆధ్వర్యంలో సందర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం మృతిని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ దిగోజు లత వెంకటాచారి,ఉప సర్పంచ్ ఓర్సు మంజుల శ్రీను, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మలిగిరెడ్డి రంగారెడ్డి, నాయకులు బెజవాడ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** సంతు సేవాలాల్ జయంతిని ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని ఎల్‌హెచ్‌పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి, సోలిపేట వార్డు మెంబర్ ధీరావత్ స్వామి నాయక్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంత్ సేవాలాల్ లంబాడాల ఆరాధ్య దైవం అని అన్నారు. యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సంతు సేవాలాల్ మహారాజ్ భవనాన్ని నిర్మించాలని, జిల్లాలో బంజారా భవనం నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ఊపందుకున్న క్యాంపు రాజకీయం




**బిఆర్ఎస్ అభ్యర్థుల తరలింపు**

**ప్రజాపక్షం/సూర్యాపేట:** మున్సిపల్ ఎన్నికల ఫలితాల వెల్లడి కాకముందే సూర్యాపేటలో క్యాంపు రాజకీయాలు ఊపందుకున్నాయి. బిఆర్ఎస్ అభ్యర్థులను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే బుధవారం రాత్రికి రాత్రే వారందరిని హైద్రాబాద్‌కు తరలించారు. ఇంటిలిజెన్సి, ఎస్‌బి సర్వేలు సూర్యాపేట పురపోరులో అధికార కాంగ్రెస్ పార్టీకే ఓటర్లు పట్టం కట్టనున్నట్లు చెప్పాయి. కాని జగదీష్‌రెడ్డి మాత్రం ఆ సర్వేలను ఏ మాత్రం విశ్వసించడంలేదు. తాను స్వయంగా ఓ సంస్థతో చేయించుకున్న సర్వే లో సూర్యాపేట మున్సిపాలిటిలో 48 వార్డులుండగా ఇందులో 28నుండి 30 స్థానాలు బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తారనే తేలినట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అధికార కాంగ్రెస్ నేతలు బిఆర్ఎస్ నుండి గెలుపొందిన అభ్యర్థులను ప్రలోభాలకు గురిచేసి తమవైపు తిప్పుకునే అవకాశం ఉండటంతో ముందే గుర్తించిన ఆయన వారిని క్యాంపుకు తరలించారు. ఆనాడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ కేవలం నాలుగు స్థానాల్లోనే విజయం సాధించగా, కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన కొంతమంది కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసి సూర్యాపేట మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంది. నేడు ఆ పార్టీ అధికారంలో లేకపోవడంతో ఆనాడు తాము చేసిన పని కాంగ్రెస్ కూడా చేస్తుందనే భయంతో జగదీష్‌రెడ్డి తమ పార్టీ నుండి గెలిచిన అభ్యర్థులను ముందుగానే క్యాంపుకు తరలించారని విశ్లేషకులు చెబుతున్నారు.

# కార్మికుల ఐక్యతతోనే సమస్యలకు పరిష్కారం

**ప్రజాపక్షం/త్రిపురారం:** త్రిపురారం మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఐక్యంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో కార్మికుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారంపై చర్చించి అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ ఎన్నికల్లో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షునిగా మామిడి నాగయ్య,ప్రధాన కార్యదర్శిగా చింతకుంట సురేష్,కోశాధికారిగా పున్నయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ కార్మికుల ఐక్యతతోనే సమస్యలకు పరిష్కారం సాధ్యమన్నారు.భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.కార్మికులకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా పోరాటం చేస్తామని,సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మండల గౌరవ సలహాదారుడిగా నగిరి వెంకన్న,బైరం శ్రీనివాస్,మాజీ అధ్యక్షులు రామకృష్ణతో పాటు సంఘ సభ్యులు మహేష్, యాదగిరి,లక్ష్మీనారాయణ,గిరి,శ్రీను, రహీం, ఇమామ్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

# సిఐ రాజశేఖర్, ఎస్ఐ ఏడుకొండలుపై చర్యలు తీసుకోవాలి


**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** సూర్యాపేట పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 13వ వార్డులో నిన్న జరిగిన ఘటనపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య తీవ్రంగా మండిపడ్డారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ సమయంలో కారు ఎక్కేందుకు వెళ్తున్న సమయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌ఛార్జి వట్టె జానయ్య కుమారుడిపై దాడి జరగటం దురదృష్టకరమన్నారు. ఈ ఘటన పోలీస్ శాఖకు కళంకమని వ్యాఖ్యనించారు. పోలీసులు చట్టానికి లోబడి నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని, ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా ఉండాలని హితవు పలికారు. అగ్రవర్ణ పార్టీల నాయకులు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్యను బెదిరించాలనే ఉద్దే



శ్యంతో ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో లయోల పాఠశాల ముందు జరిగిన ఘటనకు బాధ్యులైన ఎస్ఐ ఏడుకొండలు, రూరల్ సిఐ రాజశేఖర్ లపై తక్షణమే చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీర్ అక్బర్, కొన్నె మంజులగౌడ్, నారాయణదాసు, కవిత, కుంభం నాగరాజు, ఏశబోయిన మల్లేష్, ఆవుల అంజయ్య, మురళి మనోహర్, రంగన్న, తండు నాగలక్ష్మి , వాల్మీకి దీపమాల, రఘు పాల్గొన్నారు.

## ఆలయంలో పూజలు

**ప్రజాపక్షం/అర్వపల్లి:** మండలంలోని రామన్న గూడెం గ్రామంలో గురువారం పెద్దమ్మ తల్లి ఆలయంలో మూడవ వార్షికోత్సవం సందర్భంగా సర్పంచ్ కర్నాటి వెంకన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకన్నను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రంమలో బిఆర్ఎస్ నాయకులు అనిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పొట్టెపాక సైదులు, వనం భాస్కర్, వార్డు సభ్యులు లతీఫ్, తవిటి సైదులు, శారద నాగరాజు, ముడావత్ తనేష్ స్రవంతి, మర్రి అంజయ్య, తూటిపల్లి యల్లయ్య పాల్గొన్నారు.



## భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/అర్వపల్లి:** మండల పరిధిలోని అడివేముల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సమ భావన సంఘాల నూతన భవనానికి తహసిల్దార్ బి.శ్రీకాంత్ గ్రామ సర్పంచ్ కలకొట్ల శైలందర్‌తో కలిసి ప్రారంభించారు. కాంట్రాక్టర్ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఈ కుమారస్వామి, ఉప సర్పంచ్ వజ్జె చిన్న రవి, పంచాయతీ కార్యదర్శి మహలక్ష్మి , వార్డు సభ్యులు వజ్జె రవి పాల్గొన్నారు.





## పౌష్టికాహార పంపిణీ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** హెచ్ఐవి బాధిత చిన్నారులు మనోధైర్యాన్ని కోల్పోకుండా పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా జీవించాలని, మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా ఎదగాలని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.నరసింహారావు,జిల్లా రెడ్‌క్రాస్ ట్రెజరర్ శ్రీనివాస్ రెడ్డిలు ఆకాంక్షించారు.నేస్తం సొసైటి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని నేస్తం సొసైటి కార్యాలయంలోహెచ్ఐవి బాధిత చిన్నారులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రియా అనే బాలిక జన్మదినాన్ని పురస్కరించుకుని కత్రం సాయికృష్ణారెడ్డి హరిప్రియ దంపతులు(యుఎస్ఎ) ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ విద్య,ఆసుపత్రి ఆర్ఎంఓడాక్టర్ కిరణ్,నేస్తం సొసైటి అధ్యక్షులు వెంకన్న,కార్యదర్శి చామంతి,ఏఆర్‌టి సిబ్బంది ఎం.డి జలీల్, మధు,విజయ్,కౌన్సిలర్,సామాజికవేత్త చింత లింగస్వామి,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** కాంగ్రెస్ ప్రభుత్వ అనేక అబద్దపు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏండ్లు అవుతున్న ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా అమలు చేయకుండా మోసపూరిత పాలన చేస్తుందని మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలో నిరసనధర్నాలో పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ పాలనలో వరినాట్ల ముందు రైతు బంధు డబ్బులు వేస్తే రేవంత్‌రెడ్డి పాలనలో ఓట్ల ముందు వేసే పరిస్థితినుంచి ఎగగొట్టే పరిస్థితి దాపురించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి దొంగరి శ్రీనివాస్, సర్పంచులు తప్పెట్ల యల్లయ్య, మాతంగి వెంకటమ్మ, కరుణాకర్, మండల నాయకులు మల్యాల రాములు, గుడిపాటి వీరయ్య, కడారి దాసు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరుడి సన్నిధి.. భక్తి పారవశ్య నిధి

**ప్రజాపక్షం/నకిరేకల్:** పట్టణానికి తలమానికంగా వెలసిన (ద్వాదశ జ్యోతిర్లింగాల అష్టాదశ శక్తి పీఠాల పంచారామాల నిలయము)శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులతో కిటకిటలాడనుంది.శివనామ స్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమోగనున్న వేళ, పరమశివుడికి ప్రీతికరమైన ఈ ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఈ నెల 14 నుంచి 16 వరకు మూడు రోజుల పాటు మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు.14న మూలవిరాట్టుకు నిత్యాభిషేకాలు,అలంకరణ హారతి,గణపతి పూజ,15న మహాశివరాత్రి సందర్భంగా విశేష అభిషేకాలు,అలంకరణ నిరాజనం,రాత్రి సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు,భజన కార్యక్రమాలు,16నముగింపు ఈ బ్రహ్మోత్సవాల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంపుష్ప దంపతులతో పాటు ప్రజా ప్రతినిధులుపాల్గొననున్నారు.ఆలయ చైర్మన్ ఉప్పల రమేష్ నేతృత్వంలో పురోహితులు జిగురు లక్ష్మీనరసింహమూర్తి,జిగురు శివనారాయణ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఆలయ చైర్మన్,ధర్మకర్తలు కందాళ ప్రవీణ్ రత్నారెడ్డి,చెన్న చంద్రశేఖర్ (రవిచం),కొండ వెంకన్న గౌడ్, బొప్పని యాదగిరి భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు.



## మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ వారు మహాశివరాత్రి పండుగ సందర్భంగా శైవ క్షేత్రాల దర్శనానికి వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ సంస్థ ఈనెల 14, 15 తేదీలలో ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ వి. సునిత తెలిపారు. సూర్యాపేట నుండి శ్రీశైలంకు, సూర్యాపేట నుండి కోటప్పకొండకు ప్రత్యేక బస్సులు నడుపుతామని తెలిపారు. ప్రయాణికులు.భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు దైద రవీందర్ ప్రశంసలు



**ప్రజాపక్షం/నకిరేకల్ :** మునిసిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో వేములవాడలో కాంగ్రెస్ కార్యకలాపాలు వేగం పుంజుకున్నాయి. టీపీసీసీ ఆదేశాల మేరకువేములవాడ మునిసిపాలిటీకికోఆర్డినేటర్‌గా నియమితులైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్,ప్రభుత్వ విప్‌ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి అన్ని వార్డుల్లోప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకులు,కార్యకర్తలకు ఇచ్చే గౌరవం అబ్బురపరిచిందని దైద రవీందర్ తెలిపారు.ప్రజల కోసం ఆయన పనిచేసే తీరు ప్రశంసనీయమన్నారు.వేములవాడ మునిసిపాలిటీ కాంగ్రెస్ కైవసం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో గార్లపాటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**ప్రజాపక్షం/నకిరేకల్:** నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని శ్రీపార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను గురువారం. పట్టణంలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే వేముల వీరేశానికి ఆలయ ఈవో మెహన్ బాబు,సర్పంచ్ నేతగాని కృష్ణ, అర్చకులు అందజేశారు.ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో చామల శ్రీనివాస్,పన్నాల రాఘవరెడ్డి,లింగాల వెంకన్న తదితరులు ఉన్నారు.

## అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని మునిరాబాద్ గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులకు సర్పంచ్ చందర్ నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**ప్రజాపక్షం/మోతె:** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడలు మానసిక వికాసం, ఉల్లాసాన్ని కలిగిస్తాయని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కబడ్డీ క్రీడల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొరవినాగమణి వీరస్వామి, ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, శ్రీ వెంకటేశ్వర విద్యా సంస్థల అధినేత మహ్మద్ జానీమియా, సైదులు, గంగరాజు, చిరంజీవి పాల్గొన్నారు.

## నకిరేకల్ మండలానికి 17 మహిళా సమాఖ్య భవనాలు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు 17 మహిళా సమాఖ్య భవనాలు మంజూరైనట్లు ఎంపిడిఓ జే.వెంకటేశ్వరరావు తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఒక్కో భవనానికి రూ.10 లక్షల చొప్పున మొత్తం రూ.1.70 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు.మండలంలోని నోముల,పాలెం, వల్లభాపురం,నడిగూడెం,ఒగోడు,కడపర్తి,గొల్లగూడెం, చందంపల్లి,నెల్లిబండ, తాటికల్,చందుపట్ల, మండలాపురం,మర్రూరు,మంగళపల్లి,గోరింకలపల్లి,నరసింహాపురం,మోదిని గూడెం గ్రామాలలో ఈ భవనాలను నిర్మించనున్నట్లు తెలిపారు.త్వరలో ఈ భవనాలకు ఆయా గ్రామాలలో శంకుస్థాపనలు చేస్తున్నట్లు సమాచారం.

**కట్టంగూర్‌మండలానికి 12 మహిళా సమాఖ్య భవనాలు**

కట్టంగూర్ మండలంలోని 12గ్రామ పంచాయతీలకు 12 భవనాలు మంజూరైనట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.జ్ఞానప్రకాశ్ రావు తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఒక్కో భవనానికి రూ.10 లక్షల చొప్పున మొత్తం రూ.1.20 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు.

## ఎస్‌సి కాలనీల్లో కొత్త సిసి రోడ్లకు శ్రీకారం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ఎన్నో ఏండ్లుగా అభివృద్ధి దూరంగా జీవిస్తున్న ఎస్సీ కాలనీల్లో, ప్రతి దళితవాడల్లో అభివృద్ధి జరగాలని, నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని, నేటి ప్రజా పాలన ప్రభుత్వం అందుకు నిదర్శనమని చిన్న లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రతి ఊరు, ప్రతి పల్లె అభివృద్ధి చెంధాలనే సంకల్పంతో తుర్కపల్లి మండలంలోని చిన్న లక్ష్మాపూర్ గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో, ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన 7.50 లక్షల విలువగల సీసీ రోడ్ల పనులను సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ మూడవత్ పార్వతీ చిన్న నాయక్, పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అటు ప్రభుత్వం, ఇటు ఎమ్మెల్యే సహకారం, అధికారులు సమన్వయంతో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుంటామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రమాదేవి, వార్డు మెంబర్లు నరేష్ నాయక్, సరిత రమేష్, సునీత నవీన్ రెడ్డి, గ్రామ యువకులు నరేష్ నాయక్, మోత్కుపల్లి రవి, నాగరాజు, స్వామి, వంశీ, బాలకృష్, శ్రీను, పోచయ్య గ్రామస్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమ్మకు నివాళులర్పించిన సిపిఐ నేతలు



**ప్రజాపక్షం/మర్రిగూడ:** రాంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తానేదారుపల్లి గ్రామానికి చెందిన సిపిఐ మాజీ కార్యదర్శి కర్నాటి అంజయ్య తల్లి కర్నాటి చంద్రమ్మ(80)బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు.గురువారం ఆమె పార్థివ దేహానికి స్థానిక సర్పంచ్ లపంగి నర్సింహా, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షంరెడ్డి,మండల కన్వీనర్ బుర్ర శేఖర్,మండల కార్యవర్గ సభ్యులు ఎరుకల నిరంజన్ గౌడ్‌తో పాటు సిపిఐ నాయకులు జక్కల అంజయ్య,అబ్బనగోని కృష్ణయ్య, చంద్రయ్య,దేవేందర్,మల్లయ్య, బాలకిషన్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు చంద్రమ్మ జీవితం సరళతతో,కుటుంబ విలువలతో నిండి ఉందని గుర్తు చేశారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**ప్రజాపక్షం/డిండి;** వావిల్‌కోల్ గ్రామ పంచాయతీ పరిధిలో వావిల్ కోల్, రుద్రాయిగూడెం, వడ్డెరగూడెం గ్రామాలకు సంబంధించిన మహిళా సంఘాల సమావేశం కోసం ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన రెండు వివో భవనాలకు గ్రామస్తులు, వార్డు సభ్యులతో కలిసి వావిల్‌కోల్, రుద్రాయిగూడెంలో గ్రామ సర్పంచ్ పేర్వాల రజిత జంగారెడ్డి భూమి పూజ చేశారు. రూ. 10లక్షల చొప్పున మంజూరు అయిన ఒక్కో భవనం మహిళా సంఘాల సమావేశాలకు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ గంజి సైదమ్మ, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనం తనిఖీ

**ప్రజాపక్షం/పెన్‌పహడ్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని గురువారం గ్రామ సర్పంచ్ వగ్గు రవి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందించే భోజనంలో ఎలాంటి అవకతవకలు జరగకూడదని, ప్రతిరోజు విద్యార్థులకు మంచిభోజనాన్ని, మెను ప్రకారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునిత, ఉపాధ్యాయులు రాంబాబు పాల్గొన్నారు.





## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన కాశన్న

**ప్రజాపక్షం/డిండి;** తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ మాత్యులు వాకిటి శ్రీహరిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన డిండి ప్రాజెక్టు మత్స్యశాఖ సొసైటి చైర్మన్ మేకల కాశన్న. ఈసందర్భంగా మంత్రి శ్రీహరిని శాలువాతో సన్మానించి, బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా అందిస్తున్న సబ్సిడి చేప పిల్లలు, విగ్రహ వాహనాలు, వలలు మత్స్యకారులకు అందించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కాశన్న మంత్రిని కోరారు. ఈకార్యక్రమంలో మంత్రి శ్రీహరి వెంట అచ్చంపేట ఎంఎల్‌ఏ వంశీకృష్ణ, మత్స్యకారులు తదితరులు ఉన్నారు.

## భూ సర్వేతో రైతులకు న్యాయం



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం కంబాలపల్లి గ్రామంలో సర్వే నెం. 50లో సర్వే చేస్తున్న సర్వేయర్‌లకు తహశీల్దార్ శ్రీధర్‌బాబు దిశానిర్ధేశం చేశారు. గురువారం కంబాలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేలో తహశీల్దార్ శ్రీధర్ బాబు పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. అర్హులైన రైతులందరికి సర్వే నిర్వహించి పట్టాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నెంబర్ 50లోని భూమిలో రైతులందరు అధికారులకు సహకరించి సర్వేను నిర్వహించుకోవాలని సూచించారు. కంబాలపల్లి గ్రామ వ్యాప్తంగా సర్వే నిర్వహించి ఎక్కడ అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటామని ఎటువంటి ఇబ్బంది ఉన్నా మండల ఆఫీస్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు. గ్రామంలో ఎప్పటికప్పుడు జిపిఓలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలను గురువారం ఎంఈవో మన్నె అగ్గిరాములు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలను సందర్శించి, విద్యార్థుల హాజరను పరిశీలించి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. అనంతరం పాఠశాలలోని వంట శాలను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా డ్రాప్ ఆవుట్ విద్యార్థులు ఉన్నారా, విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు వస్తున్నారా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రజినికుమారి, సిఆర్‌పి లింగయ్య, వేణు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భకోశ వ్యాధులపై ఉచిత శిబిరం



**ప్రజాపక్షం/మర్రిగూడ:** పశుగణాభివృద్ధి సంస్థ నల్లగొండ వారి ఆధ్వర్యంలో మండలంలోని దామెర భీమనపల్లి గ్రామ పంచాయతీలో గురువారం ఉచిత గర్భకోశ వ్యాధులకు ఎదకురాని 50 గేదెలకు,ఆవులకు డాక్టర్ సురేందర్ చికిత్స చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జిల్లా అలివేలు కృష్ణయ్య మాట్లాడుతూ రైతులు పశుగణాభివృద్ధి నల్లగొండ వారు అందిస్తున్న శిబిరాలను సద్వినియోగం చేసుకొని పశువులను కాపాడుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ డి ప్రసాద్,గోపాలమిత్ర ఎం ప్రసాద్ రావు,నరేష్,రైతులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేకి మోదీ సర్కారుకు బుద్ధి చెప్పుదాం




**ప్రజాపక్షం/చండూరు:** కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ,ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టవలసిన అవసరం ఎంతైన ఉందని ఏఐటియుసి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు నల్పరాజు సతీష్ కుమార్ అన్నారు. దేశవ్యప్తంగా చేపట్టిన కార్మిక జాతీయసార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం చండూరు మార్కెట్ యార్డు వద్ద కార్మిక సంఘాలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు మేస్త్రీ శ్రీను, ఎం.రవి, ఎం. శంకర్ , సత్యనారాయణ, బిక్షం, సైదులు , సివిల్ సప్లై కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ కార్మికులకు వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ఏఐటియుసి, సిఐటియు నాయకులు తీవ్రంగా విమర్శించారు. గురువారం పట్టణంలోని వాణిజ్య భవన్ సెంటర్ నుండి ఎఐటియుసి, సిఐటియు, ఐఎఫ్‌టియు, తెలంగాణ రైతు సంఘం, అఖిలభారత రైతుకూలి సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు బూర వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు భూపాల్, ఐఎన్‌టియుసి నాయకులు బాలకృష్ణ, ఐఎఫ్‌టియు నాయకులు గంట నాగయ్య, టిఆర్ఎస్‌కెవి నాయకులు వై.వెంకటేశ్వర్లు, నెమ్మాది వెంకటేశ్వర్లు, మల్లు నాగార్జునరెడ్డి, మందారి డేవిడ్‌కుమార్, వరికుప్పల వెంకన్న, రాంబాబు, మట్టపల్లి సైదులు, కోట గోపి, ప్రభాకర్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అర్వపల్లి:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక కార్పోరేట్ అనుకూల విధానాలను అవలంభిస్తున్న మోడి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి, విద్యుత్ ప్రైవేటికరణ సవరణ చట్టం, 2025 విబిజి రాంజీ పథకం, విత్తన సవరణ బిల్లు పలు ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి, ఎఐకె ఎంఎస్, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు శంకర్, వజ్జె శ్రీను, ఈదుల వీరపాపయ్య, పోలేబోయిన పెద్ద లింగయ్య, ధర్మాజీ, శిగ వెంకన్న, కొమ్ము విజయ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోతె:** కార్మికుల హక్కులు కాలరాస్తే సహించేదిలేదని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర అన్నారు. మండల కేంద్రంలోని దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నవిల నాగరాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దోపాటి శ్రీను, వట్టికూటి అవిలయ్య, గురిజాల స్కైలాబ్, గజ్జి లింగయ్య, జలగం తిరపతయ్య, వీరయ్య, వెంకన్న పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికి పెన్షన్, గ్రాడ్యూటి సౌకర్యం కల్పించాలని ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని దేశ వ్యాప్త



సమ్మెలో భాగంగా బంద్ నిర్వహించి, జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఎఐటియుసి మండల అధ్యక్షులు బెజ్జం రమేష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, నందిపాటి వినోద్, పిట్టా రామకృష్ణ, గుగులోతు పాండు, సతీష్, వీరు నాయక్, నాగమ్మ, వినోద, సంధ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గుండాల;** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక, కర్షక, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలను రద్దు చేయాలని, నిరంకుశ పాలనను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం గుండాల చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమురయ్య, ఆశా వర్కర్ల సంఘం మండల అధ్యక్షులు శోభ, కార్మికులు గిరి, శ్రీనివాస్, రామకృష్ణ, సుజాత, పూలమ్మ, ఇందిర, అరుణ, రేణుక తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/మర్రిగూడ:** కార్మికులకు మరణ శాసనంగా మారిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ, సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మర్రిగూడలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం మర్రిగూడ బస్టాండ్ వద్ద రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు జక్కల అంజయ్య,జిల్లా బాలకిషన్,గీతా పనివారల సంఘం జిల్లా నాయకులు ఎరుకల నిరంజన్,మట్టం భాగ్యమ్మ పాల్గొన్నారు




**ప్రజాపక్షం/నకిరేకల్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక,కార్పొరేట్అనుకూలవిధానాలను అనుసరిస్తున్నదని.మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను,విద్యుత్ సవరణ చట్టం 2025,వీబీజిరామ్ జీ చట్టం రద్దు చేయాలని,ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఏఐటియుసి,ఐఎఫ్‌టియు,బిఆర్‌టియు,ఐఎన్‌టియుసి కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నకిరేకల్ పట్టణంలో భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించడంతో పాటు మెయిన్ సెంటర్ లో సమ్మె చేశారు.ఈ కార్యక్రమంలో కందాల ప్రమీల రైతు మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వంటపాక వెంకటేశ్వర్లు,బిఆర్‌టియు రాష్ట్ర నాయకులు,సిలువేరు ప్రభాకర్ ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు అంబటి చిరంజీవి ఉన్నారు.

కట్టంగూరు మండలంలో : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేశారు.




**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. దేశ వ్యాప్తంగా సమ్మెలో భాగంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు మండల నాయకులు మాట్లాడుతూ పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ కార్మికుల శ్రమ దోచుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్, విబి జి రామ్ జి ఉపాధి చట్టం, జాతీయ విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం నుండి ఎండిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తెలంగాణాతల్లి విగ్రహం వద్ద ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్,తూటి వెంకటేశం, గడ్డమీది నరసింహ, గ్రామ పంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్ పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా యాదగిరిగుట్టలో కార్మిక లోకం కదం తొక్కింది. సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్టియుసి, హెచ్ఎంఎస్, బిఆర్టియు, టిఆర్కెవి వంటి ప్రధాన కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. గుట్ట పాదాల నుంచి బస్టాండ్ వరకు కార్మికులు భారీ పాదయాత్ర నిర్వహించారు. 'లేబర్ కోడ్లను రద్దు చేయాలి, ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం, 'విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి' అంటూ మిన్నంటేలా నినాదాలు చేశారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన రాస్తారోకోతో ట్రాఫిక్ నిలిచిపోయింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బూరు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రేగు బాలనర్సయ్య (టిఎన్టియుసి), అండాలు (ఏఐటీయూసీ), బరిగే నర్సింహులు (బిఆర్టియు), సిహెచ్ రమేష్ (సిఐటియు), బూరుగు స్వప్న (అంగన్వాడీ యూనియన్), నూకల భాస్కర్ రెడ్డి, సందే సంపత్, రాజిరెడ్డి, పల్లెర్ల స్వామి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వేములపల్లి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘం,రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఒక్కరోజు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు పుట్టల విఘ్నేశ్వరి,రొండి శ్రీనివాస్,పొదిల వెంకన్న,కోడి రెక్క వెంకన్న,శాంతి కుమార్,రీగన్ బిక్షం పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/నాంపల్లి:** దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం ఎఐటియుసి అంగన్వాడి యూనియన్ ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ దేవా సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎఐటియుసి అంగన్వాడి యూనియన్ జిల్లా కౌన్సిల్ మెంబెర్ శాంత కుమారి,మండల కార్యదర్శి యాదమ్మ,బిఆర్‌టియు, నాయకులు సభావట్ సర్దార్,కొత్తగోల్ల కొండల్,నాగేంద్ర బాబు,స్వరాజ్యం,స్వర్ణ స్వప్న,కవిత పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నాలుగు కొత్త కార్మిక చట్టాల అమలుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని ట్రేడ్ యూనియన్లు గురువారం ఇచ్చిన ఆల్ ఇండియా సమ్మె పిలుపుకు అనుగుణంగా,ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కత్తుల ఈశ్వర్ కుమార్,సెక్రటరీజిల్లా బ్యాంక్ ఉద్యోగుల సమన్వయ సమితి, రాజశేఖర్ కెనరా బ్యాంక్ నాయకులు,గణపతి యాదయ్య,ప్రవీణ్, స్వామి,ప్రియాంక, సంపత్ పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/చిట్యాల:** కార్మికులను బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేసేంత వరకు కార్మిక లోకం పోరాటం చేస్తూనే ఉంటుందని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. దేశ వ్యాప్తంగా గురువారం చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో కార్మికులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అరూరి శ్రీను, మల్లం మహేష్, దాడి అరుణ, పైళ్ళ పద్మ, ఏళ్ళ మారయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్రంలోని మోడి ప్రభుత్వం దేశ సంపదను పెట్టుబడిదారులకు అప్పజెప్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం సార్వత్రిక సమ్మెలో భాగంగా రైల్వే, ఎల్ఐసీ, బ్యాంకులు, బీఎస్ఎన్ఎల్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గౌతంరెడ్డి, లక్ష్మీ నారాయణ, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, మంగారెడ్డి, రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్




**ప్రజాపక్షం/సూర్యాపేట:** నేడు నిర్వహించనున్న పురపాలక సంస్థల ఓట్ల లెక్కింపు ప్రక్రీయను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ తెలిపారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు ప్రక్రీయ రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్‌వైజర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు కేంద్రంలో అనుసరించాల్సిన నియామవళి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, వైజ్ కౌంటింగ్ విధానం, బ్యాలెట్ పేపర్లు వేరు చేయుట, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు విధానం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రౌండ్ లెక్కింపు పూర్తయ్యే సరికి ఫలితాలను సమగ్రంగా నమోదు చేసి, సంబంధిత అభ్యర్థుల ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని, తదుపరి పరిశీలకుల అనుమతితో విజేతలను ప్రకటించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. లెక్కింపు కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు పకడ్భందిగా చేపట్టినట్లు తెలిపారు. గుర్తింపుకార్డు కలిగిన వ్యక్తులను మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. సిబ్బంది ఉదయం 7గంటల వరకు లెక్కింపు కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సిసి కెమోరాల పర్యవేక్షణలో కౌంటింగ్ ప్రక్రీయ కొనసాగుతుందని, అనుమతి పొందిన వ్యక్తులకే ప్రవేశం కల్పించబడుతుందని స్పష్టం చేశారు. లెక్కింపు సిబ్బంది సమయానికి కేంద్రాలకు హాజరై తమ విధులను బాద్యతయుతంగా నిర్వర్తించాలని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అదేశించారు. జనరల్ అబ్జర్వర్ పాండా దాస్ మాట్లాడుతూ కౌంటింగ్‌ను చాల పకడ్భందిగా నిర్వహించాలని, వ్యాలిడిటి, ఇన్ వ్యాలిడిటి ఓట్ల గురించి ఆర్వోలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఒకసారి ఒక ఓటును రైట్, రాంగ్‌గా నిర్ధారించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అట్టి నిర్ణయాన్ని మార్చుకోకడదని, కౌటింగ్ సిబ్బంది అందరు సకాలంలో హాజరుకావాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సీతారామారావవు, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ ఆర్డీవోలు వేణుమాదవరావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, రిటర్నింగ్ పాల్గొన్నారు.

# అభ్యర్థుల భవితవ్యం తేలేది నేడే!

**ప్రజాపక్షం/హాలియా:** మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల భవితవ్యం పోలింగ్ బాక్స్‌లో నిక్షిప్తమై ఉంది.మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ నేడు చేయనుండడంతో అభ్యర్థుల్లో లబ్ డబ్ మొదలైంది.అందరి జాతకాలు ఆ బాక్సుల్లోనే ఉండడంతో అందరూ చూపు వాటిపైనే ఉంది. తీవ్ర పోటీల నడుమ అభ్యర్థులు చివరి వరకు ఓటర్ మహాశయులను మచ్చిక చేసుకొని తమకు ఓటు వేయాలంటూ విన్నవించుకున్నారు.ఎన్నో వ్యయప్రాయసల కోర్చి చేసిన ప్రచారం ఏమవుతుందో నే ఆందోళన అభ్యర్థుల్లో గురువారం రాత్రి నుంచి మొదలైంది. ప్రధానంగా మున్సిపల్ చైర్మన్ పదవి ఆశించే నాయకుల్లో ఈ ఆత్రుత మరింత పెరిగిందనే చర్చ ఉధృతంగా జరుగుతుంది. ఓటర్లు తమకు ఏ నాయకుడు కావాలో ముందుగానే నిర్ణయించుకొని అభ్యర్థులు చేస్తున్న విన్నపాలను ఆలకించి తమ ఓటును బాక్సుల్లో వేశారు.శుక్రవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. కౌంటింగ్ కేంద్రం వద్ద అన్ని భద్రత ఏర్పాట్లు చేశారు.పార్టీ టికెట్ కానుంచి ఎన్నికలు జరిగే వరకు పోటీలో ఉన్న అభ్యర్థుల బాధలు గమనించిన ఓటర్లు ఎవరికి ఓటేశారు? వార్డుల్లో ఎన్ని ఓట్లు పోలయ్యాయి? అందులో మనకు వచ్చే ఓట్లు ఎన్ని అనే లెక్కల్లో అభ్యర్థులు మునిగి తేలుతున్నారు. ప్రతి ఓటు కీలకమైన ఎన్నికల్లో అభ్యర్థి ఓటర్లకు చేసిన సేవలు గుర్తు చేస్తూ అన్నా! ఈ ఒక్కసారికి నన్ను గట్టెక్కించే మార్గం చూడన్నా... అంటూ దీనవదనంతో చేసిన ప్రచారం ప్రజల్లో కొంత సానుభూతిని పొందగలిగారు. హాలియాలో ఉన్న 12 వార్డుల్లో పదవ వార్డు ఏకగ్రీవం కాగా మిగిలిన 11 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఏడువార్డులు గెలిచిన పార్టీ నే మున్సిపల్ చైర్మన్ కానుండడంతో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ ఎవరి అంచనాలు వారు వేసుకుంటున్నారు. ఏదేమైనా మరో నాలుగు గంటల్లో ఫలితాలు రా నుండడంతో అభ్యర్థుల్లో ఎడతెగని ఉత్కంఠ నెలకొంది.




# లేబర్ బడ్జెట్ టార్గెట్ వంద శాతం పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వై.శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో లేబర్ బడ్జెట్‌ను 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. రికార్డులు సరిగా నిర్వహించని ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు నిలిపివేయాలని, విధులు సక్రమంగా నిర్వహించని పంచాయతీ కార్యదర్శులకు జరిమానా విధించినట్లు తెలిపారు.కేతేపల్లి, చల్లవని కుంట,తుంగపాడు, తుమ్మలపల్లి పంచాయతీ కార్యదర్శులు కార్యదర్శులు నిర్వహించవలసిన రికార్డులు అసంపూర్తిగా ఉండడంతో పంచాయతీ కార్యదర్శులకు 1000 రూపాయలు జరిమానా విధించారు.పని కోరే ప్రతి కూలీకి ఉపాధి హామీ పనులు కల్పించాలని,కేవైసీ పూర్తి చేసి వేతనాలు చెల్లించాలని సూచించారు.ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో మహమ్మద్ గౌరీ,విజిలెన్స్ అధికారి వేణుగోపాలరావు, ఏపీఓ గుంటుక వెంకటేశం,రామచంద్రనాయక్, ఎస్ఆర్‌పిఎం రాజశేఖర్,ఎంపీఓ పెద్దులు, ఈసీ లింగయ్య,టెక్నికల్ ఆఫీసర్లు ,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఉద్యోగుల సమ్మె




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి బ్రాంచ్1,2 కార్యాలయాల వద్ద ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐసీఈయు) ఆధ్వర్యంలో ఉద్యోగులు ఒకరోజు సమ్మె నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీఐటీయూ రాష్ట్ర నాయకుడు నలపరాజు సైదులు,ఐసీఈయు సికింద్రాబాద్ బేస్ యూనిట్ బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ గడ్డం నవీన్ దాస్ పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, భీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడుల అనుమతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఎల్ఐసిలో క్లాస్3, క్లాస్4 నియామకాలు చేపట్టాలని,నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి 1995 గ్యారెంటీ పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కొప్పు వెంకన్న, ఏ. కరుణాకర్ రావు,ఐతగోని లక్ష్మీనారాయణ,పెరుమాళ్ళ మల్లేశం,వింజమూరి వెంకటేశం,జిన్నా శ్రీనివాస్ రెడ్డి, ఎరుకల యాదగిరి, క్రాంతికుమార్, పాల్గొన్నారు. అలాగే ఏఓఐ, లియాఫీ, ఎల్ఐసి ఏజెంట్ల సంఘాల నాయకులు ధనుంజయరావు,శివశంకర్, బోగరి వెంకన్న, అంకూరి పృథ్వీరాజ్‌లతో పాటు విశ్రాంత ఉద్యోగులు కృష్ణయ్య,స్వామి సంఘీభావం ప్రకటించారు.

# 16 సంవత్సరాలుగా పనిచేస్తున్నా గుర్తింపు లేని ఉద్యోగం

**ప్రజాపక్షం/వేములపల్లి:**16 సంవత్సరాలుగా గుర్తింపు లేని ఉద్యోగం చేస్తున్న మాకు అటెండర్లుగా గుర్తించాలని,ఉపాధి హామీ కార్యాలయ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దైద నిర్మల అన్నారు.గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ఏపీవో,ఈసీ,టిఏ,ఎఫ్ఏలతోపాటు తొమ్మిది గంటలు పని చేస్తున్న గుర్తింపు లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు,జీతం తక్కువ అయిన ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యాలయంలో వెట్టిచాకిరీ చేసి జీవితాలు వెల్లతీస్తున్న తమకు ఇచ్చే అరకోరా జీతమైన సొంత అకౌంట్లో వేయడానికి అధికారులు ఎందుకు ఆలోచిస్తున్నారని అన్నారు, ఇకనైనా వారి కష్టాన్ని ఆలోచించి అటెండర్లుగా గుర్తించాలని,కనీస వేతనం ప్రకటించి నేరుగా ఖాతాలో వెయ్యాలని అధికారులను కోరారు.

# విద్యుత్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులు నిరసన

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** లేబర్ సంస్కరణలు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా రైతు సంఘాల మద్దతుతో అన్ని ట్రేడ్ యూనియన్లు చేపట్టిన దేశవ్యాప్త భారత్ బంద్‌కు మద్దతుగా నల్లగొండ జిల్లా విద్యుత్ ఉద్యోగులు,ఇంజనీర్స్,కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఏఐపిఎఫ్ పిలుపు మేరకు, ఎన్‌సిసిఓఈఈఈతెలంగాణ యూనిట్ ఆధ్వర్యంలో,టిఎస్‌పిఈ జెఏసి పిలుపు ప్రకారం విద్యుత్ ఉద్యోగులు విద్యుత్ సవరణ బిల్లు 2025,విద్యుత్ రంగంలోని ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి లంచ్ అవర్‌లో నిరసన తెలిపారు.టిఎస్‌పిఈజెఏసి జిల్లా చైర్మన్ యన్.వెంకటయ్య,కన్వీనర్ రాజేందర్ రెడ్డి,కోకన్వీనర్ నాగేశ్వర్ రావు మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న లేబర్ కోడ్స్,ఎలక్ట్రిసిటీ అమౌంటు2025 పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ వైపు నెట్టే విధానాలను తక్షణమేఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జెఏసి నాయకులు సిహెచ్ రాజు,ఎండి నిరంజన్ అలీ,వి.యాదగిరి, ఎం.శ్రీనివాస్,పివి నాయక్, ఎంఏ పర్వేజ్,కె బాబు రావు,పి.రాంబాబు,సమ్మిరెడ్డి, రాజు నాయక్, బిక్షపతి,మహిళా ఉద్యోగులు నాగలక్ష్మి, సునీత, పావని,సంధ్యారాణి పాల్గొని సంఘీభావం తెలిపారు.




# ప్రమాద నివారణకు బోర్డులు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని రాంరెడ్డిపల్లి వద్ద చండూర్‌మాల్ ప్రధాన రహదారిపై తరచూ జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు స్థానిక సర్పంచ్ లపంగి నరసింహ చొరవ తీసుకున్నారు.వాహనదారుల భద్రత దృష్ట్యా గురువారం ఆయన స్వ యంగా ప్రమాద హెచ్చరిక బోర్డులను నాటించారు. మాజీ ఎంపీపీ యాదయ్య,పగిళ్ల శంకర్ పాల్గొన్నారు.




# రూ.50 వేల విరాళం



**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలం పెద్దాపురం గ్రామంలో రామస్వామి గుట్టపై వెలసిన శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రాందాస్ తండ మాజీ సర్పంచ్ నీల రవి నాయక్ రూ.50వేలు విరాళాన్ని అందజేశారు.ఈ మొత్తాన్ని పెద్దాపురం గ్రామ సర్పంచ్ పల్లె వెంకటయ్య గౌడ్‌కు ఆయన అందజేశారు.ఈసందర్భంగా నీల రవి నాయక్ మాట్లాడుతూ దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి

**ప్రజాపక్షం/దేవరకొండ;** ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా గురువారం కర పత్రాలను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భారీ శోభాయాత్ర, బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బిల్యానాయక్, కిషన్‌నాయక్, నాయకులు ఆంజనేయులు, రాజశేఖర్‌రెడ్డి, అంజిగౌడ్, రాజు, కృష్ణ, నాగరాజు, సతీష్, బాలు, హరిదాస్ పాల్గొన్నారు.

